నేడు నగరంలో తాగునీటి సరఫరా బంద్

కాశీబుగ్గ, నవంబర్ 8: వరంగల్ పరిధిలోని దేశాయిపేట ఫిల్టర్‌బెడ్ పైపులైన్ల నిర్వహణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో శనివారం నగరంలోని పలుచోట్ల తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ తెలిపారు. మండిబజార్, చార్‌బౌళి ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

కోటలో పర్యాటకుల సందడి

గిర్మాజీపేట, నవంబర్ 8: కోటలో శుక్రవారం పుణె నుంచి వచ్చిన పర్యాటకులు సందడి చేశారు. కాకతీయుల శిల్పకళా సంపదకు ఫిదా అయ్యారు. ఈ సందర్భంగా పర్యాటకులకు అసిస్టెంట్ ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్ కాకతీయుల చరిత్రను తెలియజేయగా ఆసక్తిగా విన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

నర్సంపేటరూరల్, నవంబర్ 8: యువత అన్ని రంగాల్లో రాణించాలని మిషన్ ముగ్దుంపురం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మండ కార్తీక్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఫౌండేషన్ స్థాపించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా చందు బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులకు టీషర్ట్స్ కోసం రూ. 5 వేల నగదును శుక్రవారం కార్తీక్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సురేశ్, కమిటీ సభ్యులు సంతోష్, చాందావత్ అంజన్‌కుమార్, విజయ్, అభి, రాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

దుగ్గొండి/గీసుగొండ, నవంబర్ 8: దుగ్గొండి మండలం వెంకటపురం బీసీకాలనీ వద్ద బైక్ అదుపుతప్పి పడిపోగా యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. నల్లబెల్లి మండలం నందిగామకు చెందిన చిమ్మ కార్తీక్, కంచె శేఖర్ గిర్నిబావి నుంచి నందిగామకు బైక్‌పై వెళ్తున్నారు. బీసీ కాలనీ వద్ద అదుపుతప్పి పడిపోయారు. దీంతో కార్తీక్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. అలాగే, గీసుగొండ మండలం కొమ్మాల శివారులో వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. విశ్వనాథపురం గ్రామానికి చెందిన వాంకుడోత్ నంద(56) బైక్‌పై వెళ్తుండగా ఆర్చి సమీపంలో నర్సంపేట వైపు నుంచి పత్తి లోడ్‌తో వరంగల్‌కు వెళ్తున్న ట్రాలీ ఆటో ఎదురుగా ఢీకొట్టింది. దీంతో నంద తలతోపాటు ఛాతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

గిర్మాజీపేట, నవంబర్ 8: పడమరకోట మున్నూరుకాపు వీధిలో రూ. 35 లక్షల వ్యయంతో సీసీరోడ్లు, డ్రైనేజీల పనులకు శుక్రవారం కార్పొరేటర్ బైరబోయిన ఉమ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్‌యాదవ్, పోశాల సారంగపాణి, సాగర్ల శ్రీనివాస్, గజ్జల శ్యామ్, బైరబోయిన రవీందర్, నలిగంటి బొబ్బిలి, వెనుకంటి నరసింగం, పుట్టా సరస్వతి, రావుల రాజేశ్, మంద అరుణ, నాగబెల్లి రాజన్‌బాబు, బేతి వేణు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HELPERS

jobs Apply Now!

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు

''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.

No Consultency, Direct Job. Contact: 9885283513.

NT-335863_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

- రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- తేమ శాతం 17కు మించొద్దు
- అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

సంగెం/గీసుగొండ, నవంబర్ 8: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పీఏసీఎస్‌లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే అన్నదాతలకు సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు రూ. 2320, కామన్ గ్రేడ్‌కు రూ.2300 ధర పలుకుతున్నట్లు చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్ లభిస్తుందన్నారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించొద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనె సంచుల కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి యాదవ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్, డైరెక్టర్లు పులి వీరస్వామిగౌడ్, జనగాం రమేశ్ పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే గీసుగొండ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ రియాజుద్దీన్, సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, ఏవో హరిప్రసాద్, సీఈవో ప్రదీప్, నాయకులు శ్రీనివాస్, వీరగోని రాజ్‌కుమార్, కొమురారెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

మెరుగైన వసతులు : ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మెరుగైన వసతులు కల్పిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా రైతులు తాలులేకుండా ధాన్యం తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో త్వరలోనే పూర్తిస్థాయిలో కాంటాలు ప్రారంభించి, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బోంపెల్లి దేవేందర్‌రావు, ఎండీ చోటు, కమ్మగోని ప్రభాకర్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ఖానాపురం/రాయపర్తి/నెక్కొండ/నర్సంపేట రూరల్/దుగ్గొండి/కరీమాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. చెన్నారావుపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో రాగంపేట, కొత్తూరు, రంగాపురంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను హరిబాబు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రమాదేవి, ఎలగందుల రాజు, దేవినేని వేణు, ముస్తఫా, మాధవరావు, జాటోత్ నర్సింహ, పిండి కుమార్, కావటి రమేశ్, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చిట్టం రవి, ఇన్‌చార్జి రాఘవులు పాల్గొన్నారు. రాయపర్తి మండలంలోని కొండూరు, కొలన్‌పల్లి, కేశవాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ పాలక మండలి సభ్యులతో కలిసి కొలన్‌పల్లి సొసైటీ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. మహబూబ్‌నగర్‌లో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, గ్రామైక్య సంఘం ప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, సీఈవో శ్రీపాది యాదగిరి, డైరెక్టర్లు ఆవుల కేశవరెడ్డి, పెండ్లి వెంకన్న, పూస మధు, జాటోత్ హామ్యానాయక్, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఏసీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెండ్లి మహేందర్‌రెడ్డి, భగవాన్, గూడ రాజు పాల్గొన్నారు. నెక్కొండ మండలంలోని రెడ్లవాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి ప్రారంభించారు. అజ్మీరా మంగ్యాతండాలో సంపత్‌రావుతోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైజాం, కాంగ్రెస్ నాయకులు శివలాల్, హుస్సేన్ పాల్గొన్నారు. దుగ్గొండి మండలం మందపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్, సొసైటీ డైరెక్టర్లు సద్ది అయిల్‌రెడ్డి, బుర్గుల రాజు, ఏఈవో వైజయంతి, సొసైటీ సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నర్సంపేట మండలం గురిజాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ మేరుగు యాకయ్య, డైరెక్టర్లు గడ్డం నర్సింగం, యశోద సారంగపాణి, ఎడ్ల రవీందర్, పర్శ నర్సింహస్వామి, బొల్లం మోహన్‌రావు, నామాల సోమయ్య, బండారి మంజుల, బానోత్ కోబ్లా, పల్నాటి చిన్నలక్ష్మి, రాగిరి కరుణాకర్, వెంకటేశ్వర్లు, సీఈవో రావుల కోటి, సిబ్బంది సారంగం, సంపత్ పాల్గొన్నారు. ఖిలావరంగల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో 43వ డివిజన్ తిమ్మాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కేడల జనార్దన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: ఇల్లంద వ్యవసాయ మార్కెట్‌లో నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

కాంగ్రెస్‌లో మరోసారి భగ్గుమన్న వర్గపోరు

కాశీబుగ్గ, నవంబర్ 8: మరోసారి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు భగ్గుమంది. కాశీబుగ్గ జంక్షన్‌లో దాసరి రాజేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులంతా ఒకచోట చేరగా, సీనియర్ నాయకుడు నల్గొండ రమేశ్ కోసం కొందరు కార్యకర్తలు వేచి ఉన్నారు. ఇంతలో రమేశ్ చేరుకోగానే కార్పొరేటర్లు చింతాకుల అనిల్‌కుమార్, బస్వరాజు కుమార్, వస్కుల బాబు, మైనార్టీ నాయకుడు అయూబ్‌తో పాటు మరికొందరు నాయకులు అక్కడి నుంచి జారుకుని తమ సెల్‌ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో కాంగ్రెస్ పార్టీలోని నవీన్‌రాజ్, నల్గొండ రమేశ్ రెండు వర్గాల నాయకుల తీరును ప్రజలు గమనించారు. అక్కడి నుంచి ఒక్కసారిగా కార్పొరేటర్లు, నాయకులు వెళ్లిపోవడం స్థానికుల్లో చర్చనీయమంగా మారింది.

26న ఐఎంఏ ఎన్నికలు

వరంగల్ చౌరస్తా, నవంబర్ 08: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) వరంగల్ విభాగం ఎన్నికలకు కమిటీ సభ్యులు శుక్రవారం సర్కులర్ విడుదల చేశారు. 2024-25 వార్షిక కమిటీ ఎన్నికలకు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ ఎన్నికల అధికారిగా, డాక్టర్ బందెల మోహన్‌రావు, డాక్టర్ ఆనంద్ భోక్రేలు సహాయ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారని కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారితోపాటు ముగ్గురు ఉపాధ్యక్షులు (మహిళ, అర్బన్, రూరల్) ముగ్గురు సహాయ కార్యదర్శులు (మహిళ, అర్బన్, రూరల్), స్టేట్ కమిటీ సభ్యులు 24 మంది, ఐఎంఏ భవన కమిటీ సభ్యులు ఆరుగురిని ఎన్నుకోనున్నారు. ఈ నెల 13 నుంచి 16 వరకు నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంటాయని, 17 నామినేషన్ స్వీకరణ, 19న పరిశీలించి తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. 26 ఎన్నికలు నిర్వహించనునారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ధర్మారెడ్డి

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

గీసుగొండ, నవంబర్ 8: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మేరుగు రవీందర్, ముక్కెర సతీశ్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కార్పొరేటర్ అకులపల్లి మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, నాయకులు సుంకరి శివకుమార్, గజ్జి రాజు, అశోక్, సూరన్న, నర్సింగరావు, మండ గోపాల్, ఉజ్వల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

చెన్నారావుపేట, నవంబర్08:నేడు మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంతో పాటు ఉప్పరపల్లి ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు నర్సంపేట డీఈఈ తిరుపతి తెలిపారు.విద్యుత్ ఉప కేంద్రాలలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8.30 గంటల నుండి మద్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ రాజు

పశు వైద్య సేవలను వినియోగించుకోవాలి

పర్వతగిరి, నవంబర్ 8: పశుపోషకులు పశు వైద్య సేవలను వినియోగించుకోవాలని పశువైద్యాధికారి కే రాజు అన్నారు. జమాల్‌పురంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గర్భకోష వ్యాధుల చికిత్స వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 114 పశువులకు వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. శిబిరంలో జేవీవో అమరావతి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కే రఘువీర్, గోపాలమిత్రలు లక్ష్మయ్య, డీ కుమారస్వామి, పీ వెంకటేశ్వర్లు, టీ ఉపేందర్, పాడి రైతులు పాల్గొన్నారు.

గుమాస్తాలతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

'పెంచిన వేతనాలు తక్షణమే అందించాలి'

గిర్మాజీపేట, నవంబర్ 8: పాతబీట్‌బజార్‌లో కిరాణం అండ్ ఆనాజ్ దుకాణాల్లో పని చేస్తున్న గుమస్తాలకు పెంచిన రూ. 2 వేల వేతనాలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. ఆల్ షాప్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నాయకులతో కలిసి బీట్‌బజార్‌లోని షాపుల్లో పని చేస్తున్న గుమస్తాలతో మాట్లాడారు. పెంచిన వేతనాలు ఇవ్వకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కుమార్, అశోక్, అనిల్, వెంకటేశ్వర్లు, రాధిక, రమ్య, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

గిర్మాజీపేట, నవంబర్ 8: అక్రమంగా విక్రయిస్తున్న రూ. 16 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం.. మహ్మద్ మహబూబ్‌కు చెందిన సోమేశ్వర ఏజెన్సీలో గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. వెంటనే మిల్స్‌కాలనీ పోలీసులతో కలిసి దాడి చేసి గుట్కా ప్యాకెట్లను సీజ్ చేశామన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

కొమురయ్యను సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆలయ సమగ్రాభివృద్ధికి కృషి

రాయపర్తి, నవంబర్ 8: మైలారంలోని ముదిరాజ్‌లు నిర్మించుకుంటున్న పెద్దమ్మతల్లి ఆలయ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని శ్రీరాజరాజేశ్వరి (ఎస్ఆర్ఆర్) ఫార్మ్యూచన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని పూజలు చేశారు. ప్రహరీ, గేట్ల ఏర్పాటు, బండలు, టైల్స్, ఫర్నిచర్ కొనుగోలుకు అయ్యే ఖర్చును తానే భరిస్తానన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు బోయిని కుమారస్వామి, ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రంగు కుమార్, ఎల మంచ శ్రీనివాస్‌రెడ్డి, బోయిని కుమార్, యాకయ్య, వెంకటయ్య, పరుపాటి రాజిరెడ్డి, కోల అనిల్, వెంకటయ్య పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇటీవల తాపీమేస్త్రీల సంఘం మండలాధ్యక్షుడిగా ఎన్నికైన మేస్త్రీ గబ్బెట కొమురయ్యను శ్రీనివాస్‌రెడ్డి సత్కరించారు.

గ్రామ సభల షెడ్యూల్ ఖరారు

రాయపర్తి, నవంబర్ 8: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతేడాది ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు గ్రామాల్లో జరిగిన పనులపై గ్రామసభల షెడ్యూల్ ఖరారైనట్లు ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్ తెలిపారు. 11న ఆరెగూడెం, పోతిరెడ్డిపల్లి, గన్నారం, కొత్తూరు, కొండూరు, సన్నూరు, పెర్కవేడు, బురహాన్‌పల్లి, జగన్నాథపల్లి, మొరిపిరాల, సూర్యతండా, బంధన్‌పల్లి, 12న కేశవాపురం, వెంకటేశ్వరపల్లి, బాలూనాయక్‌తండా, 14న కొలన్‌పల్లి, అవుసులకుంట తండా, జింకురాంతండా, జయరాంతండా(ఎస్), గణేశ్‌కుంట తండా, ఊకల్, శివరామపురం, వాంకుడోత్ తండా, పానీష్‌తండా, జేతురాం తండా, 15న ఎర్రకుంట తండా, కిష్టాపురం, బాలాజీ తండా, మైలారం, 17న రాగన్నగూడెం, తిర్మలాయపల్లి, కాట్రపల్లి, కొండాపురం, గట్టికల్, పన్యానాయక్‌తండా, దుబ్బతండా, జయరాంతండా(కే), రాయపర్తిలో గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు.

జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థిని

అంజలిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జనార్దన్

పర్వతగిరి, నవంబర్ 8: కల్లెడ ఆర్డీఎఫ్ వనిత అచ్యుత పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న బీ అంజలి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన అంతర్ జిల్లా పోటీల్లో అంజలి ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 25న నుంచి గుజరాత్‌లో జరగనున్న జిమ్నాస్టిక్స్ పోటీల్లో అంజలి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని వైస్ ప్రిన్సిపాల్ రాజు, శ్రీనివాస్, మహేశ్, జయశంకర్, రాంబాబు, సుధాకర్, సంతోష్, సత్యనారాయణ అభినందించారు.

కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'గురుకులాల్లో కేర్ టేకర్లను నియమించాలి'

గిర్మాజీపేట, నవంబర్ 8: మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల్లో మెస్ నిర్వహణకు కేర్ టేకర్లను నియమించాలని స్వేరోస్ ఇంటర్నేషనల్, బీఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్ నాయకులు శనిగరపు రాజేంద్రప్రసాద్, కాడపాక రాజేందర్, బొట్ల నరేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న ఎంజేపీ గురుకుల సెక్రటరీ కార్యాలయంలో కార్యదర్శి సైదులును కలిసి వినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందన్నారు.

'విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దు'

ఖానాపురం/పర్వతగిరి, నవంబర్ 8: విద్యార్థులు డ్రగ్స్ బారిన పడొద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.సదానందం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధకానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం అధ్యాపకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే విద్యార్థులు 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సుధీర్‌కుమార్, పి.సదానందం, రవికుమార్, తిరుపతమ్మ, రాజేశ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. పర్వతగిరి మండలంలోని ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ఎంఈవో లింగారెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం భీమా, శ్రీరామ్ రవీందర్, చందూలాల్, కీర్యా, గారె జయరాజ్ పాల్గొన్నారు.

అన్నదాతలకు నష్టం కలిగించొద్దు: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

గిర్మాజీపేట, నవంబర్ 8: హార్వెస్టర్ల నిర్వాహకులు వరికోతలపై అవగాహన కలిగి ఉండాలని, అన్నదాతలకు నష్టం కలిగించొద్దని కలెక్టర్ సత్యశారద సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో హార్వెస్టర్ల నిర్వాహకులతో సమీక్షించారు. నారుమల్లు పూర్తిగా ఎండిపోయిన తర్వాతే వరికోతలు చేట్టాలని సూచించారు. మండలస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. వరి పంట కోతకు ఎప్పుడు వస్తుందనే విషయమై క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారులు పరిశీలించి, నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని డీఏవో అనురాధను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు లాభం చేకూర్చేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో జీ లక్ష్మి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, డీసీఎస్‌వో కిష్టయ్య, డీఎంవో సురేఖ పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలపై నివేదిక ఇవ్వాలి

గిర్మాజీపేట: మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణలో భాగంగా గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లిలో రైతుల అభిప్రాయాలు, సూచనలపై నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ నాగేశ్వరరావును కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో అధికారుల సమక్షంలో రైతులతో సమీక్షించారు. కార్యక్రమంలో డీఆర్‌వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ జితేందర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్‌రెడ్డి, ఏడీ సర్వే ల్యాండ్ అధికారి దేవరాజ్ పాల్గొన్నారు.

ఆర్భాటాలకే ప్రభుత్వ ప్రాధాన్యం : బీఆర్ఎస్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట, నవంబర్ 8: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులకే శంకుస్థాపనలు చేస్తూ కేవలం ఆర్భాటలకే కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యం ఇస్తున్నదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి మాట్లాడారు. అక్టోబర్ 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మండలవ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు మంజూరు చేసి శంకుస్థాపనలు కూడా చేసిందని గుర్తుచేశారు. ఇవే పనులను తిరిగి గురువారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్ర